క్లుప్తంగా

రక్తదాన శిబిరం



రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న సొసైటీ సభ్యులు

ఎమ్మిగనూరురూరల్: స్థానిక వైఎస్సార్ సర్కిల్ సమీపంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సలఫి బైతూల్‌మాల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు ఉమత్‌మౌలానా మాట్లాడుతూ సొసైటీ ఏర్పాటై ఐదు సంవత్సరాల కావస్తుందని, ఐదు సంవత్సరాల నుంచి ప్రతి ఏటా రిపబ్లిక్ డే రోజు రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. యువకులు స్వచ్ఛంగా వచ్చిన రక్తదానం చేస్తున్నారన్నారు. శిబిరంలో 90 మంది యువకులు రక్తదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు శిబగతుల్లా మౌలాన, కోండాపురి ఖదీర్, సంతర్గ అతిక్, షాలీమార్ నజీర్, మునీయర్ అమానుల్లా, సీఎండీ ముజీద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని ప్రైవేటీకరించే కుట్ర



ర్యాలీ చేస్తున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

ఎమ్మిగనూరుటౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు కుట్రపన్ని నూతన చట్టాలను రూపొందించిందని రైతు, కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. ఆదివారం పట్టణంలో ఏఐకేఎస్, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ సంఘాలతో పాటు ఏపీరైతు సంఘం, సీఐటీయూలు పట్టణంలో ర్యాలీ నిర్వహించి సోమప్ప సర్కిల్‌లో ధర్నా చేపట్టారు. ఆయా సంఘాల నాయకులు నాగేంద్రయ్య, పంపన్నగౌడ్, వీరేష్, తిమ్మగురుడు, రంగన్న సురేష్, లక్ష్మీనర్సయ్య, గోవిందు, రాముడు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహిస్తాం



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ తెల్లబండ్లభీమయ్య

మంత్రాలయం: క్రీడలను ప్రోత్సహించేందుకు ముందుంటామని మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్లభీమయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని హెలిప్యాడ్ మైదానంలో సంక్రాంతి, రాంపురం జాతర సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్ మట్టమర్రి ఎం.సీ.సీ జట్టుకు రూ 30 వేలు, రన్నర్ జట్టు మంత్రాలయం సుశమీంద్ర 11 జట్టుకు రూ. 20 వేలు నగదును అందజేశారు. టోర్నమెంట్ పోటీలు ఎలాంటి గొడవలు లేకుండా విజయవంతం చేసినందుకు ఆర్గనైజర్‌లు మారెప్ప, బాలరాజు, వెంకటేష్‌లను సర్పంచ్ అభినందించి సన్మానించారు.

పుణ్యక్షేత్రంలో పచ్చదనం



మొక్కలు నాటుతున్న దృశ్యం

కౌతాళం: జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఉరుకుంద ఈరన్నస్వామి క్షేత్రం పచ్చదనంగా మారాలని ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయరాజు అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవాలయం పరిసరాల్లో భక్తులు, ఆలయ సిబ్బంది, భ్రమరాంబ సేవా సమితి వారితో మొక్కలు నాటారు. పూల మొక్కలతో పాటు వివిధ రకాల మొక్కలను నాటారు. డీసీ మాట్లాడుతూ ఆలయం వద్ద భక్తులకు ఆహ్లాదకరమైన వాతవరణం కల్పించాలన్న లక్ష్యంతో ప్రధాన కూడళ్లల్లో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. అనంతరం ఫిబ్రవరి 1 నుంచి 3వ తేదీ వరకు జరిగే కుంభాభిషేకానికి ఏర్పాట్లను సీఐ అశోక్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు.

దేవరగట్టులో ప్రత్యేక పూజలు

హొళగుంద: దేవరగట్టులో ఆదివారం మాళ మల్లేశ్వరస్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు జరిగాయి. సుప్రభాత సేవ, అభిషేకాలు, కుంకుమార్చన, బండారార్చన, మహామంగళహారతి తదితర పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. మూలమూర్తులకు వెండితొడుగులు తొడిగి, ఆకులు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేపట్టారు.



జంపాపురంలో పిరమిడ్ ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన



ఆర్టీసీ డిపోలో ఉత్తమ ప్రతిభా అవార్డును పంపిణీ చేస్తున్న డీఎం రఫిక్‌అహ్మద్



ఎరిగేరిలోని అంబేడ్కర్, జ్యోతిరావుపులే విగ్రహాలకు నివాళులు



ఎమ్మిగనూరులో స్వాతంత్ర్యోద్యమ నాయకుల వేషధారణలో ర్యాలీలో పాల్గొన్న చిన్నారులు



ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఆదోని మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్

జాతీయ పండుగ.. ఘనంగా వేడుక

- ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం
- ప్రభుత్వ, పార్టీ కార్యాలయాల్లో, పాఠశాలల్లో వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు

ఆదోని రూరల్: ఆదోని పట్టణంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్ జెండా ఎగుర వేసి సెల్యూట్ చేశారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివ రాముడు, కోర్టు ఆవరణలో జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ, సబ్‌జైలులో సూపరింటెండెంట్ నజీర్‌అహ్మద్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్ అరుణ్‌కుమార్, తాలూకా పోలీస్‌స్టేషన్‌లో సీఐ నల్లప్ప, పెద్దతుంబళం పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ మహేష్‌కుమార్, ఇస్వీ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నాగేంద్ర, ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జెండాలు ఎగురవేశారు.

- ఆదోని-ఆలూరు రహదారిలోని భీమా ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను కళాశాల కార్యదర్శి పి.ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ జి.ఎస్.సురేంద్రబాబు, అధ్యాపకుల ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు.
- ఆదోని పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.అజయ్ బాబు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు.
- మండలంలోని పెద్దహరివాణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ఆధ్వర్యంలో కల్చర్ యాక్టివిటీస్ చేపట్టారు.

ఆదోని సెంట్రల్: పురపాలక ఉన్నత పాఠశాలలో, భారతీ తీర్థ వనంలో డీఎస్పీ హేమలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. హెచ్ఎం మల్లికార్జున అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ నీరజ, ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రమేష్ నాయుడు, ఆదోని ఆర్ట్స్ అండ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ మురళీ మోహన్ అధ్యక్షతన ఆలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వర్ జెండాను ఆవిష్కరించారు. ఎన్‌సీసీ విద్యార్థుల కవాతు చూపరులను ఆకట్టుకుంది. అక్షరశ్రీ పాఠశాలలో కరస్పాండెంట్ మేఘనాథ రెడ్డి, నేషనల్ పాఠశాలలో కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి, జీవేశ్వర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సంగీత అధ్యక్షతన డీఎస్పీ హేమలత జాతీయ జెండాను ఆవిష్కరించారు.



సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జెండాకు సెల్యూట్ చేస్తున్న సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్.



డీఎస్పీ కార్యాలయ ఆవరణలో జెండాకు సెల్యూట్ చేస్తున్న డీఎస్పీ హేమలత

ఎమ్మిగనూరులో ఘనంగా వేడుకలు

ఎమ్మిగనూరుటౌన్: స్థానిక జూనియర్ సివిల్ కోర్టు వద్ద జడ్జి పి.హేమ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ గంగిరెడ్డి, చైర్మన్ డాక్టర్ కేఎస్ రఘు, ఎంఆర్‌సీ వద్ద ఎంఈఓలు అంజనేయులు, మధుసుదన్‌రాజు, హౌసింగ్ కార్యాలయం వద్ద డీఈ ప్రసాద్, ఎస్ఎంఎల్ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ మహబుబ్‌బాషా, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయం వద్ద పెన్షనర్ల సంఘం కార్యదర్శి ఏపీ వీరన్నలు జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. మున్సిపాలిటీలో అత్యుత్తమ సేవలందించిన ఉద్యోగులకు కమిషనర్ గంగిరెడ్డి, ఆర్టీసీ డిపోలో కార్మికులకు మేనేజర్ ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఎమ్మిగనూరురూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ శేషఫణి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కేశన్న, ఎంపీడీఓ బంగారమ్మ, బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ పద్మావతి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఉపేంద్ర బాబు, టౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్లలో సీఐలు శ్రీనివాసులు, మధుసూదన్‌రావు, ఎస్ఐలు డాక్టర్ నాయక్, శ్రీనివాసులు, ఎక్సైజ్ సీఐ రమేష్‌రెడ్డి, ఎస్ఐ ఇస్మాయిల్ జెండాను ఆవిష్కరించారు.

నందవరం: మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పుల్లయ్య, మండల కేంద్రం సచివాలయంలో గ్రామ సర్పంచు తోట సావిత్రి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులు, శాఖ గ్రంథాలయం కార్యాలయం ఎదుట శాఖ అధికారి శివరామప్రసాద్, ముగతి మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శివరాం, మండలంలోని ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఆవిస్కరణ గావించారు. మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శివప్పగౌడ్, గ్రామ సర్పంచ్ అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాలలో ముగతి గ్రామ సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, జెడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ టి. నసురుద్దీన్, ఎంపీడీఓ మణి మంజరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కుమారస్వామి, పోలీస్ స్టేషన్‌లో సీఐ గంగాధర్ జాతీయ జెండాను ఎగుర వేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బందెనవాజ్, నాయకులు పాల్గొన్నారు.



పెద్దహరివాణంలో విన్యాసాలు చేస్తున్న విద్యార్థినులు



పెద్దకడబూరులో జెండా అవిష్కరణ చేస్తున్న ఎంపీపీ శ్రీవిద్య



నందవరం మండల పరిషత్ కార్యాలయంపై జెండా ఆవిష్కరణ చేసిన ఎంపీడీఓ పుల్లయ్య

ఆదోని అర్బన్: పట్టణంలో 76వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, ప్రభుత్వ పాఠశాలల్లోనూ, వ్యవసాయ మార్కెట్‌యార్డు, దేవాలయ ఆవరణలో, డీఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి జెండాకు సెల్యూట్ చేశారు. డీఎస్పీ హేమలత, వ్యవసాయ మార్కెట్‌యార్డు సెక్రటరీ రామ్మోహన్‌రెడ్డి, బీజేపీ నాయకులు, అంభాభవానీ ఆలయ నిర్వాహకులు శంకర్, విద్యుత్‌శాఖ ఏడీఈ పురుషోత్తం పాల్గొన్నారు. అదే విధంగా అవోపా వారు విద్యార్థులకు పెన్సిళ్లు, పెన్నులు పంపిణీ చేశారు.

ఆదోని టౌన్: మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ ఎం.కృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, ఆర్టీసీ డిపోలో డీఎం రఫిక్ అహ్మద్, టీడీపీ కార్యాలయంలో సీనియర్ నాయకులు ఉమాపతి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థులు విన్యాసాలతో ఆకట్టుకున్నారు. మున్సిపాలిటీలో వివిధ సెక్షన్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కార పత్రాలను కమిషనర్, చైర్‌పర్సన్, ఎంఈ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆర్టీసీ డిపోలో డీఎం చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.

మంత్రాలయం: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తెల్లబండ్లభీమయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవి, సర్కిల్ కార్యాలయలంలో సీఐ రామంజులు, మాధవరం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ విజయకుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం హంపయ్య, ఎమ్మార్సీ బిల్డింగ్‌లో ఎంఈఓలు మోహీనుద్దీన్, రాఘన్న జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర వేడుకలను నిర్వహించారు.

పెద్దకడబూరు : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీవిద్య, స్థానిక సచివాలయంలో సర్పంచ్ రామాంజినేయులు, తహసీల్దారు కార్యాలయం ముందు తహసీల్దారు శ్రీనాథ్, ఎమ్మార్సీలో ఎంఈఓ రామ్మూర్తి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నిరంజన్‌రెడ్డి జాతీయజెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ జయరాముడు పాల్గొన్నారు.

కౌతాళం: మండల తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు రజనీకాంతరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ అమరేష్, పోలీసు స్టేషన్‌లో సీఐ అశోక్‌కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్, కౌతాళం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పాల్‌దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, మండలంలోని ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జెండాలను ఎగరవేశారు. ప్రతిభ హైస్కూల్ విద్యార్థులు నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కౌతాళం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కోఆప్షన్ మెంబర్ మహబూబ్‌సాబ్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, ఈఓపీఆర్‌డీ యోగేశ్వర్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

కోసిగి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీపీ ఈరన్న, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రుద్రగౌడ, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ భార్గవ రెడ్డి, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అయ్యమ్మ, బాలికల, బాలుర పాఠశాలలో హెచ్ఎంలు నాగేశ్వరి దేవి, ఖలీల్ అహ్మద్‌ల, జంపాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బందేనవాజ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగర వేశారు.



ఎమ్మిగనూరులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి హేమ



ఎమ్మిగనూరు డీఎస్పీ కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న డీఎస్పీ ఉపేంద్రబాబు



సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకోవాలని ప్రదర్శన ఇస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు



పెద్దకడబూరు ఎమ్మార్సీ ఆవరణలో జెండాను ఎగరవేసిన ఎంఈఓ రామ్మూర్తి



గోనెగండ్ల ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ నసురుద్దీన్, అధికారులు



బనవాసి నవోదయ విద్యాలయంలో విద్యార్థుల జాండా ప్రదర్శన



ఎంపీడీవో కార్యాలయం అవరణలో జెండావిష్కరణ చేస్తున్న ఎంపీపీ గొల్ల కేశన్న, ఎంపీడీవో బంగారమ్మ



కౌతాళం పంచాయతీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



జంపాపురంలో స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలను ఊరేగిస్తున్న విద్యార్థినులు



కోసిగిలో జెండావిష్కరణ చేసి సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ ఈరన్న, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు



ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కమిషనర్ ,చైర్మన్

రాష్ట్రంలో అరాచక పాలన



మాట్లాడుతున్న ఎంపీపీ టీ. నసురుద్దీన్

గోనెగండ్ల : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అరాచక పాలన కొనసాగుతోందని, రాష్ట్రంలో ఎక్కడ చూసినా టీడీపీ నాయకులు దౌర్జన్యాలు, దాడులకు పాల్పడుతున్నారని ఎంపీపీ టీ.నసురుద్దీన్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బందెనవాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం గోనెగండ్లలోని ఎంపీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆలూరు మండలం అరికెర ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్నను టీడీపీ నేతలు ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కోసం హత్యచేయడం దారుణమన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలనే లక్ష్యంగా పెట్టుకొని దాడులు, దౌర్జన్యాలు, హత్యలు చేస్తున్న వారిని ప్రొత్సహిస్తున్నారని, హత్య రాజకీయాలు మంచిది కాదని హితవుపలికారు. ఈరన్నను హత్యచేసిన వారిని, వారిని ప్రొత్సహించిన వారిని అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. అలాగే గోనెగండ్ల మండలంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించేందుకు అధికారులతో కలిసి టీడీపీ నేతలు కుట్ర పన్నుతున్నారన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు వదిలిపెట్టాలని కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లను టీడీపీ నేతలు ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగం కోసం హత్య చేయడంతో ఉగ్యోగులు బయపడుతున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గోవింద్, నాయుడు, ఉరుకుందు, తిక్కయ్యస్వామి, వెంకటేష్, పద్మనాభం, ఖాజాపటేల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఎగరని జాతీయ జెండా

కోసిగి: మండల కేంద్రం కోసిగిలోని మౌంట్ కార్మెల్ పాఠశాలలో జాతీయ పండుగ గణతంత్ర దినోత్సవాన్ని విస్మరించారు. పాఠశాలలో జాతీయ పండుగను జరుపుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎంఈఓ-2 శోభరాణి హుటాహుటీనా పాఠశాలకు వెళ్లారు. అయితే విద్యాధికారులు వస్తున్నారని తెలిసిన ఫాదర్ జిజోన్, హాస్టల్‌లో ఉన్న 20 మంది విద్యార్థులతో నామా మాత్రంగా జెండాను ఎగరవేయించారు. ఈ విషయం పై ఎంఈఓ పాఠశాల యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కార్యకర్తలకు అన్నివిధాలా అండగా ఉంటాం



వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్‌వీ మోహన్‌రెడ్డిని కలిసిన పార్టీ నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు

ఎమ్మిగనూరుటౌన్: పార్టీ కోసం కష్టపడే వారికి వైఎస్సార్‌సీపీ ఎప్పటికీ అన్ని విధాలుగా అండగా వుంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్‌వీ మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తాలూకా యూత్ అధ్యక్షుడు నజీర్‌అహమ్మద్, పట్టణ అధ్యక్షుడు కామర్తి నాగేషప్ప, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు ఎంకే శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని, ఇందుకు తాము అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని జిల్లా అధ్యక్షుడు తమకు హామీ ఇచ్చారని వారు తెలిపారు.

రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన



ర్యాలీలో మాట్లాడుతున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

ఆదోని రూరల్: పట్టణంలో ఆదివారం రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రైతులు, కార్మికులు కొత్త ఓవర్ బ్రిడ్జి నుంచి కొత్త బస్టాండ్ వరకు ట్రాక్టర్లు, బైకు ర్యాలీ నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. కార్పొరేట్లకు కొమ్ము కాస్తుందని, వీటిని తప్పి కొట్టాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ చట్టానికి సవరణలు చేసి నేషనల్ ఫ్రేం వర్క్ విధానం పేరుతో మార్కెట్‌లను, కో ఆపరేటివ్ వ్యవసాయం పేరుతో భూములను కార్పొరేట్లకు అప్పజెప్పడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వాలు విధానాలను మార్చుకునేంతవకూకు కార్మిక, కర్షక ఐక్య పోరాటాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు కె.వెంకటేష్, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు మల్లికార్జున, రైతు సంఘం జిల్లా నాయకులు గోపాల్, నాయకులు రామాంజనేయులు, లక్ష్మణ్, తిప్పన్న, నారాయణస్వామి, లింగప్ప, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే పోలీసులకు ప్రతిభా పురస్కారాలు



పురస్కారం అందుకుంటున్న రైల్వే ఎస్ఐ. గోపాల్

ఆదోని సెంట్రల్: 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదోని రైల్వే పోలీసులు ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు. ఆదివారం గుంతకల్ రైల్వే ఎస్పీ రాహుల్ చేతుల మీదుగా రైల్వే ఎస్ఐ. గోపాల్, హెడ్ కానిస్టేబుల్ సాయి సర్వేశ్వరరావు ప్రతిభా పురస్కారం, ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

క్రేయాన్‌పై జాతీయ పతాకం





క్రయాన్‌పై గీసిన జాతీయ పతాకం, జాతీయ పతాకాన్ని వేసిన విద్యార్థిని స్వప్న

ఆదోని రూరల్: మండలంలోని అలసంద గుత్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి.స్వప్న 76వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రేయాన్‌పై అర అంగుళంలో సూక్ష్మ కళాకృతిలో జాతీయ పతాకాన్ని తయారు చేసి అబ్బుర పరిచింది. డ్రాయింగ్ ఉపాధ్యాయుడు ఎన్.కీర ప్రత్యేక శిక్షణతో ఈ సూక్ష్మ కళాకృతిని చేసినట్లు తెలిపింది. పాఠశాల హెచ్ఎం గిరిజాదేవి విద్యార్థిని పి.స్వప్నని, డ్రాయింగ్ ఉపాధ్యాడు ఎన్.కీరను ప్రత్యేకంగా అభినందించారు.